క్లుప్తంగా

డ్రెయినేజీలను శుభ్రం చేయించండి



పనులు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో సుదర్శన్

లోకేశ్వరం: ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామాల్లోని డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని భైంసా డీఎల్‌పీవో సుదర్శన్.. సిబ్బందిని ఆదేశించారు. గురువారం లోకేశ్వరంలో పర్యటించి మురుగుకాలువలు, దుకాణ సముదాయాలను పరిశీలించి మాట్లాడారు. ఈసందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ ప్రజలకు క్లోరినేషన్ నీటిని అందిస్తూ వర్షాకాలంలో రోడ్లపై వరద నిలువకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీధిదీపాలకు ఆన్ ఆఫ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఎంజేపీ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

నిర్మల్‌రూరల్: సారంగాపూర్ మండలం చించోలి ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే పురుషుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని ప్రిన్సిపాల్ విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, బీబీఏ, బీకాం, బీఏ కోర్సులు ఉన్నాయని.. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 24 లోగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు మూడేళ్లపాటు హాస్టల్ వసతి, యూనిఫాం, నోట్‌బుక్‌లు, ట్రాక్ సూట్, బెడ్ షీట్లు ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 95055 20097, 81066 63222 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

యోగా సాధనతో ఆరోగ్యం

సోన్: యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారుతామని వైద్యాధికారి టి.రాంప్రసాద్ పేర్కొన్నారు. ఈనెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని కడ్తాల్ గ్రామ ప్రభుత్వ హోమియో ఆసుపత్రిలో యోగా పోస్టర్ ఆవిష్కరించారు. ఫార్మసిస్ట్ ప్రకాశ్, ఎంఎన్ఓ పంకజ్, పీటీఎస్ నిఖిల్ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

తానూరు: మండలంలోని బోల్సా గ్రామానికి చెందిన హెమ్లే అనిత అనే వివాహిత అదృశ్యం కాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైయినీ ఎస్సై నవనీత్‌రెడ్డి తెలిపారు. బోల్సా గ్రామానికి చెందిన హెమ్లే అనిత ఈనెల 18న మధ్యాహ్నం టైలర్ వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి తిరిగి రాలేదు. ఆమె భర్త హెమ్లే రమేశ్, కుటుంబసభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆమె ఆచూకీ తెలియలేదు. దీంతో గురువారం ఆమె భర్త పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ట్రైయినీ ఎస్సై పేర్కొన్నారు.

పోతారం గ్రామానికి బస్సు నడపాలి

నిర్మల్‌టౌన్: మామడ మండలం పోతారం గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలని గ్రామస్తులు గురువారం నిర్మల్ డిపోలో మేనేజర్ పండరికి వినతిపత్రం అందజేశారు. గతంలో నిర్మల్ నుంచి పొన్కల్ మీదుగా పోతారం గ్రామం వరకు బస్సు నడిపి మధ్యలో నిలిపివేశారని పేర్కొన్నారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, గ్రామస్తులు అవస్థలు పడుతున్నారని బస్సును పునఃప్రారంభించాలని కోరారు. ఇందులో భీమన్న, పోశెట్టి, భీమయ్య, పులి సాయినాథ్, ముత్తన్న, తదితరులు ఉన్నారు.

పుస్తకావిష్కరణకు భక్తులు తరలిరావాలి

నిర్మల్‌టౌన్: హైదరాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆడిటోరియంలో ఈనెల 22న ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే శబరిమల అయ్యప్పస్వామి సంపూర్ణ చరిత్ర పుస్తక ఆవిష్కరణకు అయ్యప్ప భక్తులు తరలిరావాలని అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్టు కోశాధికారి సాధం ఆనంద్ కోరారు. గురువారం నిర్మల్ ప్రెస్‌క్లబ్ లో మాట్లాడారు. ఆవిష్కరణ అనంతరం గరికపాటి నరసింహారావు ప్రవచనాలు బోధిస్తారని పేర్కొన్నారు. ఇందులో అయ్యప్ప సేవా ట్రస్టు సభ్యులు శనిగారపు చిన్నయ్య, జాప ప్రకాశ్, విగ్నేష్, శివప్రసాద్, ముద్రకోల శ్రీనివాస్ ఉన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు సన్మానం



కల్యాణ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కుభీర్: కుభీర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన గోనెలు కల్యాణ్‌ను గురువారం మండల కేంద్రంలో పలువురు శాలువాతో సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్, సాయినాథ్, రాజేశ్వర్, విజయ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు యోగా నేర్పించాలి

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



యోగా మ్యాట్లు అందజేస్తున్న అదనపు కలెక్టర్

నిర్మల్‌చైన్‌గేట్: పాఠశాల స్థాయి నుంచే యోగా సాధన నేర్పిస్తూ విద్యార్థుల జీవనశైలిలో భాగం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. ఈనెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యోగా సాధనలో భాగంగా ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సువర్ణ దుర్గ కంపెనీ అందించిన వెయ్యి యోగా మ్యాట్లను జిల్లా విద్యాశాఖ అధికారులకు గురువారం ఆయన కలెక్టరేట్‌లో అందజేశారు. కేజీబీవీలు, పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు యోగా సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో డీఈఓ పి.రామారావు, ఎస్సీ, బీసీ, మైనార్టీ సంక్షేమశాఖల అధికారులు, రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్, మోహన్‌సింగ్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, సలోమి కరుణ, రాజేశ్వర్, లింబాద్రి, ప్రవీణ్, నరసయ్య, కేజీబీవీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లపై అవగాహన..

నిర్మల్‌చైన్‌గేట్: పేదల అభ్యున్నతికి చేయూత పింఛన్లు ఉపయోగపడతాయని.. పింఛన్‌దారులకు సొమ్ము సకాలంలో అందేలా అధికారులు అన్ని చర్యలు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో చేయూత పింఛన్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. పింఛన్‌దారులు మరణిస్తే వారి కుటుంబసభ్యులకు పింఛన్లను మళ్లించాలని ఆయన సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు పింఛన్ల పంపిణీలో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. పింఛన్‌దారుల వివరాలను పకడ్బందీగా పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డైరెక్టర్ (సోషల్ సెక్యూరిటీస్–పెన్షన్స్) గోపాలరావు, ఐకేపీ ఏడీసీ చరణ్‌దాస్, డీపీవో శ్రీనివాస్, డీపీఎం శోభ, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



నిర్మల్‌లో కేక్ తినిపిస్తున్న శ్రీహరిరావు



ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో..

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పీసీసీ పరిశీలకులు అవేజ్, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు పార్టీలో సముచిత స్థానం కల్పించి వారి సంక్షేమానికి రాహుల్ గాంధీ పాటుపడుతున్నారని పేర్కొన్నారు. దేశ ప్రజలను ఏకం చేసేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టారన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, నిర్మల్, సారంగాపూర్ ఏఎంసీల చైర్మన్లు సోమా భీమ్‌రెడ్డి, అబ్దుల్ హాది, మున్సిపల్ మాజీ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, పట్టణ అధ్యక్షుడు చిన్ను, మాజీ ఎంపీపీలు రామేశ్వర్‌రెడ్డి, పాల్దే అనిల్, నాయకులు దేవేందర్‌రెడ్డి, నల్లూరి పోశెట్టి, నరేందర్, నేరెళ్ల వేణు, గండ్రత్ రమణ, రాజేశ్వర్, సాగర్ రెడ్డి, గాండ్ల విలాస్, రాము, రాకేశ్ పాల్గొన్నారు.

కడెం: మండలకేంద్రంలోని బృందావన్ రిసార్ట్స్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు శంకర్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రెంకల శ్రీనివాస్‌యాదవ్, రఫీక్, రహీం, లచ్చన్న, రాజన్న, వెంకటి, తదితరులున్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. దయానంద్, నిమ్మల రమేష్, మాజిద్, చిన్నం సత్యం, అంకం రాజేందర్, తోట సత్యం, షౌకత్‌పాషా ఉన్నారు.

మామడ: మండలకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, రఫీ, పడాల శ్రీనివాస్, బాపయ్య, వికాస్‌రెడ్డి, లింగన్న, కరుణాకర్ పాల్గొన్నారు.

కుంటాల: మండలకేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర పరిశీలకులు ఎండీ అవేజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యేలు వేణుగోపాల చారి, నారాయణరావుపటేల్, విఠల్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ తదితరులున్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మాజీ ఎమ్మెల్యేలు నారాయణ్‌రావుపటేల్, వేణుగోపాలచారి, విఠల్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, జిల్లా పరిశీలకులు అవేశ్‌ఖాన్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు.

బాసర: మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. పార్టీ జనరల్ సెక్రెటరీ సంజీవరావు, పట్టణ అధ్యక్షుడు రాజ దేశాయ్, గంగప్రసాద్, ఆత్మారాంపటేల్, సంతోష్ పాల్గొన్నారు

డీ–1 పట్టాల రైతులు దరఖాస్తు చూసుకోవాలి



న్యూవెల్మల్‌లో దరఖాస్తు ఇస్తున్న సేత్వారి రైతులు

సోన్: డీ1 పట్టాలు, సాదాబైనామాలున్న రైతులు పాసుపుస్తకాల కోసం భూభారతి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ మల్లేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రం, న్యూవెల్మల్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ముంపునకు గురైన న్యూవెల్మల్ గ్రామ ప్రజలకు అప్పటి ప్రభుత్వం డీ–1 పట్టాలు జారీచేసిందని పేర్కొన్నారు. 43 దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. అంతకుముందు కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం, మాదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిథిలావస్థకు చేరిన భవనాలను ఎంపీడీవో సురేశ్, ఎంఈఓ తొడిశెట్టి పరమేశ్వర్ తో కలిసి ఆయన పరిశీలించారు. శిథిల భవనాల వివరాలను అధికారులకు విన్నవిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ జ్యోతి, హెచ్ఎం సీహెచ్ విద్యాసాగర్, కార్యదర్శి భూపాల్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, వీడీసీ చైర్మన్ జిలకర వేణు, రైటర్ గంగాధర్, రోడ్డ రాజేశ్వర్, కిషన్, మల్లయ్య సేత్వారి రైతులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

నిర్మల్‌చైన్‌గేట్: టౌన్–3 పరిధిలోని 11 కేవీ శాంతినగర్ ఫీడర్ లో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. శాంతినగర్, గాయత్రి టౌన్‌షిప్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, హౌజింగ్ బోర్డు కాలనీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'ఇందిరమ్మ ఇళ్లపై రాజకీయాలు మానుకోవాలి'

కడెం: ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆకుల లచ్చన్న అన్నారు. గురువారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కొందరు నాయకులు ఇటీవల లింగాపూర్ గ్రామంలో పేదలను రెచ్చగొట్టి ధర్నాలు చేయించడం సరికాదన్నారు. గ్రామంలో 42 మందికి ఇళ్లు మంజూరయ్యాయని.. అర్హులైన మిగతా వారికి సైతం త్వరలో ఇళ్లు మంజూరవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మల్లేశ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు శంకర్, బబ్లూ తదితరులున్నారు.

టీషర్టులు పంపిణీ

నిర్మల్‌టౌన్: యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని వశిష్ట యోగా కేంద్రంలో గురువారం పట్టణానికి చెందిన నార్లాపురం రవీందర్ అనే వ్యాపారి పలువురికి టీషర్టులు పంపిణీ చేశారు. యోగా శిక్షకులు బాలాజీ మాట్లాడుతూ ఐదేళ్లుగా రవీందర్ టీషర్టుల పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తుండడం అభినందనీయమన్నారు. ఈనెల 21న ఉదయం 7 నుంచి 8:30 గంటల వరకు దివ్య గార్డెన్స్‌లో వశిష్ట యోగా సంఘటన్, ఆయుష్ ఆధ్వర్యంలో నిర్వహించే యోగా డే కార్యక్రమంలో పట్టణంతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. దివ్యనగర్ కాలనీ వశిష్ట యోగా సంఘటన్ కేంద్రంలో రోజు ఉదయం 5 నుంచి 7 గంటల వరకు ఉచిత యోగా శిక్షణ ఉంటుందని.. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వశిష్ట యోగా సంఘటన్ అధ్యక్షుడు డాక్టర్ అఖిలేశ్‌కుమార్ సింగ్, వైద్యులు కూన ప్రవీణ్‌కుమార్, సతీశ్, శశిరాజ్, శ్రీనివాస్, గంగాధర్‌గౌడ్, శ్రీవాణి, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



న్యూవెల్మల్‌లో భూమిపూజ వద్ద ఎంపీడీవో, నేతలు

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎంపీడీవో సురేశ్ భూమిపూజ చేశారు. గ్రామానికి తొమ్మిది ఇళ్లు మంజూరవగా నాలుగు ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యదర్శి భూపాల్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొడ్డు లక్ష్మణ్, గడ్డం స్వామి, చింతకింది గంగాధర్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలో 49 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరవగా..గురువారం కమిటీ సభ్యులు ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ఎంపీఓ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ అజీమ్, ఉమామహేశ్వర్, నారాయణ రెడ్డి, శ్యామ్‌రెడ్డి, మాడేగాం గజ్జారాం, కాల్వ రఘు, కార్యదర్శి కైలాస్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లి గ్రామంలో నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒడ్నాల రాజేశ్వర్, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, శ్రీనివాస్, అస్గర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. గురువారం మండలంలోని అర్లీ–గొడిసెరా గ్రామంలో లబ్ధిదారులకు 32 ఇళ్లు మంజూరవగా.. 22 ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. హౌసింగ్ ఏఈ సవ్వైరాం, నాయకులు, కార్యదర్శి గంగాధర్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థులకు ఎంపిక పోటీలు

లక్ష్మణచాంద: క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కోసం మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండలస్థాయి పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఈనెల25 నుంచి జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఎంఈవో అశోక్‌వర్మ, ఉపాధ్యాయులు భూషణ్, పీఈటీలు శ్రీనివాస్, రమణ రావు, వాసుదేవా రెడ్డి, డేవిడ్ పాల్గొన్నారు.

పోటీలు నిర్వహించకుండానే జిల్లాస్థాయికి..

కుభీర్: క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కోసం గురువారం మండలస్థాయి పోటీలకు ఆరుగురు విద్యార్థులే రావడంతో వారిని పోటీలు నిర్వహించకుండానే జిల్లా స్థాయి పోటీలకు పంపించామని ఎంఈవో విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

బోనాల పండుగ

ఖానాపూర్: పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో గల ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం రాత్రి సదరు బోనాల పండుగ నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు అలరించాయి. అనంతరం అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. గురువారం ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

లో ఓల్టేజీ సమస్య పరిష్కారంపై హర్షం

ఖానాపూర్: పట్టణంలోని 11వ వార్డు పరిధిలో నెలకొన్న లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నం సత్యంను గురువారం కాలనీవాసులు సన్మానించారు. ఘంటశాల గంగాధర్, పీరాజీ, రమేశ్, రాజేశ్వర్, సాగర్ ఉన్నారు.

విద్యార్థుల కోసం గ్రామాల బాట

మామడ: పాఠశాలలు ప్రారంభమై వారం రోజులు గడుస్తున్న విద్యార్థులు పూర్తిస్థాయిలో బడులకు రావడం లేదు. దీంతో గురువారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు మామడ మండలంలోని గిరిజన గ్రామాలైన జయరాంతండా, జగదాంబతండా, మొండిగుట్ట గ్రామాలకు వెళ్లి విద్యార్థులు, పోషకులతో మాట్లాడారు. చదువుతో కలిగే ప్రయోజనాలను వివరించి పాఠశాలకు రావాలని సూచనలు చేశారు. ఉపాధ్యాయులు రాజామౌళి, తుకారం, గజ్జరాం, నాందేవ్, వసంత్‌రావు, రామారావు ఉన్నారు.

మోదీ హయాంలోనే అభివృద్ధి

ఖానాపూర్: ప్రధాని మోదీ హయాంలోనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోసంపల్లి గ్రామంలో సేవా సుషాన్ గరీబ్ కల్యాణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడారు. గిరిజన మహిళను రాష్ట్రపతిగా నియమించిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో తోట అజయ్, ఉపేందర్, గడ్డం రవీందర్, టీకు ప్రకాశ్, చిన్నారెడ్డి, బత్తుల నారాయణ తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరు గ్రామంలో గురువారం వారసంతలో మోదీ 11ఏళ్ల పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ పసుల నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కట్టరవి, శ్రీకాంత్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, బాలుదాస్, గంగారెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

నిర్మల్‌టౌన్: ప్రియదర్శిని నగర్‌లోని ఎన్టీఆర్‌మార్గ్ కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీ కమిటీ సభ్యులు కోరారు. గురువారం జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జగదీశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో రోడ్లపై మురుగునీరు పారుతోందని.. దోమలతో వ్యాధులు వ్యాపిస్తున్నాయని పేర్కొన్నారు. రోడ్లు సరిగా లేక వాహనదారులకు ఇబ్బంది ఎదురవుతుందన్నారు. ఎన్టీఆర్ మార్గ్ అభివృద్ధి, సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి శివరాం వెంకటేశ్, చిట్టిమల సాదయ్య, సెక్రటరీ రవీంద్రనాథ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

- ఎమ్మెల్యే రామారావు పటేల్



సమీక్షిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్: వసతిగృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ముధోల్ ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ సూచించారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వసతిగృహాలు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా వసతిగృహాలు, గురుకుల విద్యాసంస్థల్లో సమస్యలు, పోస్టుల ఖాళీలు తదితర వివరాలను తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్ర వాతావరణంలో తాజా ఆహారం అందించాలని ఆదేశించారు.

అవగాహనతోనే 'సికిల్‌సెల్' నివారణ



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాజేందర్

నిర్మల్‌రూరల్: అవగాహన పెంచుకొని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సికిల్‌సెల్ వ్యాధి నివారణ సాధ్యమవుతుందని డీఎంహెచ్‌వో రాజేందర్ పేర్కొన్నారు. గురువారం నిర్మల్‌రూరల్ మండలంలోని రానాపూర్ గ్రామంలో ప్రపంచ సికిల్ సెల్ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ సికిల్ సెల్ అనిమీయా అనేది వంశపారంపర్యంగా వస్తుందన్నారు. మొదట్లోనే వ్యాధిని గుర్తిస్తే చికిత్స అందించి మరణాలు సంభవించకుండా చూడవచ్చని పేర్కొన్నారు. ఈ వ్యాధి బారిన పడితే వ్యాధి నిరోధక శక్తి తగ్గి కాళ్లు, చేతుల్లో వాపు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని 32 గ్రామాల్లో ఈ వ్యాధిని గుర్తించేందుకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. డాక్టర్ ఆశిష్‌రెడ్డి, డిప్యూటీ జిల్లా విస్తరణాధికారి బారె రవీందర్, డాక్టర్ మోమీన్ అలీ, నర్సింగ్ ఆఫీసర్ విమల, ఆరోగ్య సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

- డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు



లోకేశ్వరంలో మాట్లాడుతున్న శ్రీహరిరావు

లోకేశ్వరం: కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడాలని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని లక్ష్మీ కల్యాణ మండపంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి గ్రామ, మండల, బ్లాక్‌స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసేందుకు కార్యకర్తల నుంచి పార్టీ జిల్లా పరిశీలకుడు అవేశ్‌ఖాన్ దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో భైంసా ఏఎంసీ ఆనంద్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు వేణుగోపాలచారి, నారాయణ్‌రావు పటేల్, విఠల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి తదితరులున్నారు.

శ్రీహరిరావును నిలదీసిన ఆనంద్‌రావు పటేల్

కుభీర్‌లో బుధవారం జరిగిన సమావేశంలో, ఇప్పుడు తనను ఎందుకు మాట్లాడనివ్వడం లేదని భైంసా మార్కెట్ కమిటీ చెర్మన్ ఆనంద్‌రావు పటేల్ శ్రీహరిరావును నిలదీశారు. మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్‌రావును సముదాయించి సభ కొనసాగించారు.

పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

కుంటాల: త్వరలో నిర్వహించే స్థానికసంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు ఎండీ అవేజ్‌ఖాన్ పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో శ్రీహరిరావు, మాజీ ఎమ్మెల్యేలు వేణుగోపాలచారి, నారాయణరావు పటేల్, విఠల్ రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, వివేకానంద, భోజారాం పటేల్, సట్ల గజ్జారాం, తూర్పాటి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లోనే ప్రభుత్వ స్థలం సేకరించాలి



నాయకులను సముదాయిస్తున్న అధికారులు

ఖానాపూర్: ఇంటిగ్రేటెడ్ స్కూల్, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఖానాపూర్‌లోనే ప్రభుత్వ స్థలం సేకరించాలని ఖానాపూర్‌లోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో వివిధ పార్టీల నాయకులు గురువారం రాస్తారోకో చేపట్టారు. పట్టణంలోని కుమురం భీం చౌరస్తాలో 110 ఎకరాల ప్రభుత్వ స్థలమున్నా.. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఉట్నూర్‌కు తరలించడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఖానాపూర్‌లోని ప్రభుత్వ స్థలాల వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు తోకల బుచ్చన్న యాదవ్ పురుగుల మందుతో రాస్తారోకోలో పాల్గొన్నాడు. మండల ప్రత్యేకాధికారి జీవరత్నం, ఎంఈవో ప్రేమ్‌సాగర్, ఎస్సై రాహుల్ గైక్వాడ్ వెళ్లి నచ్చజెప్పినా ఆందోళన విరమించలేదు. దీంతో తహసీల్దార్ సుజాత నాయకులతో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వ భూముల సర్వేకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, కొండాడి గంగారావు, బీసీ రాజన్న, కొక్కుల ప్రదీప్, బీసీ రమేశ్, ప్రణయ్, రవీందర్, రాజు, మనోజ్, ఉపేందర్, రమేశ్, సాయి, మహేందర్, రవిచరణ్ తదితరులు ఉన్నారు.

సారంగాపూర్‌కు పాదయాత్ర

సారంగపూర్: ఆదిలాబాద్ జిల్లా బేల మండలం నుంచి మహారాష్ట్రలోని పండరీపూర్‌కు పాదయాత్రగా బయల్దేరిన భక్తులు గురువారం సారంగాపూర్ మండలంలో ప్రవేశించారు. బేల మండలం నుంచి పండరినాథ్ బోయర్ ఆధ్వర్యంలో 60మంది భక్తులు పాదయాత్రగా పండరీనాథ్ ఆలయానికి వెళ్తున్నారు. ఇందులో ఏడుగురు మహిళలు, 53 మంది పురుషులు. నిర్మల్ గండిరామన్న సాయిబాబా ఆలయంలో బస చేసి శుక్రవారం పాదయాత్ర కొనసాగిస్తామని పండరీనాథ్ బోయర్ తెలిపారు.

స్పందించి సరిచేశారు



మాంజ్రి సమీపంలో సరిచేసిన స్తంభం

సాక్షి స్పందన

భైంసారూరల్: మండలంలోని మాంజ్రి, పాంగ్రి గ్రామాల్లో వ్యవసాయ భూముల్లో విద్యుత్ స్తంభాలు వంగి ప్రమాదకరంగా మారాయి. రైతులు పడుతున్న ఇబ్బందులపై గత నెల 28న సాక్షిలో 'నిర్లక్ష్యానికి నిలువుటద్దం'శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గురువారం వంగిన స్తంభాలను సరిచేసి రైతుల ఇబ్బందులు తొలగించారు.

కళాశాల నూతన భవనానికి ప్రతిపాదనలు

భైంసాటౌన్: పట్టణంలోని మదీనాకాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం(తెలుగు మీడియం) శిథిలావస్థకు చేరింది. దీంతో సాక్షిలో ఈనెల 16న 'భయంభయంగా చదువులు'శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ మేరకు అధికారులు స్పందించారు. ఇంటర్ బోర్డు అధికారులు నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని కమిషనర్ నుంచి ఆదేశాలు అందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శివరంజని తెలిపారు. దీంతో ఆర్అండ్‌బీ, ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీర్లు కళాశాల భవనం పరిశీలించినట్లు పేర్కొన్నారు. రూ. 2.65కోట్లతో తొమ్మిది గదుల భవనం నిర్మించాలని ఇంటర్ బోర్డు అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు ఆమె వెల్లడించారు.